ANDHRAJYOTHI

ఆంధ్రజ్యోతి

Vijayawada

విజయవాడ

శనివారం 14-06-2014 16 పేజీలు

# ఎఫ్ట్రానిక్స్‌కు మరోసారి దేశవ్యాప్త గుర్తింపు

## రైల్వే బోర్డు నుండి ప్రొడక్ట్ ఆఫ్ ది ఇయర్-2013 అవార్డు



రైల్వే బోర్డు అందించిన మెమెంటో చూపిస్తున్న రామకృష్ణ తదితరులు

విజయవాడ సిటీ: గత ఏడాది భారత రైల్వేల కోసం మొట్టమొదటిగా ఎలక్ట్రానిక్ బ్లాక్ ఇన్స్ట్రుమెంట్ రూపొందించిన విజయవాడకు చెందిన ఎఫ్ట్రానిక్స్ సంస్థ ఈ ఏడాది మరొక వినూత్న ఉత్పత్తితో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇటీవల కలకత్తాలో జరిగిన ఒక సభలో రైల్వే బోర్డు చైర్మన్ అరుణేంద్రకుమార్ 2013 సంవత్సరానికి గాను ఉత్తమమైన ఉత్పత్తిగా ఎఫ్ట్రానిక్స్‌చే రూపొందించబడిన ఆటోమేటిక్ సిగ్నల్ సిస్టమ్ టెస్టర్‌కి అవార్డుని అందజేశారు. ఈ అవార్డు ఎఫ్ట్రానిక్స్ చీఫ్ ఇంజనీర్ సాంబి రెడ్డి అందుకున్నారు. ఈ వివరాలను శుక్రవారం ఎఫ్ట్రానిక్స్ సంస్థలో జరిగిన విలేకర్ల సమావేశంలో సంస్థ ఎండీ దాసరి రామకృష్ణ తెలియజేశారు. ఈ నూతన సిగ్నలింగ్ పరీక్ష వ్యవస్థ గురించి రామకృష్ణ వివరిస్తూ తాము రూపొందించిన వ్యవస్థ వల్ల మానవ తప్పిదాలు లేకుండా చూటంతో పాటు సిగ్నలింగ్ వ్యవస్థను పరీక్షించినప్పుడు దాన్ని రికార్డు చేయటం జరుగుతుందన్నారు. ఈ వ్యవస్థ కోసం నాలుగేళ్ల సమయం వెచ్చించడం జరిగిందన్నారు. గత ఏడాది ఈ నూతన పరీక్షా వ్యవస్థను 24 స్టేషన్లలో వాడగా 16 స్టేషన్లలో ఎ 99 లోపాలను కనుగొని సరిదిద్దామన్నారు. దీని వలన కొన్ని జరగబోయే ప్రమాదాలను కూడా నివారించవచ్చని రామకృష్ణ తెలిపారు.